జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 26 | జూలై | 2025 | పేజీలు: 14



## బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలి

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జులై 25 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా ఆ సమస్యను పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ఆనాడు రూపొందించిన రోడ్లు, మంచినీటి వ్యవస్థ, విద్యుత్ మొదలైన మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఆనాడు చేసిన పనులే నేడు ..మిగతా 2లో



## విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం





### ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

### శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి): విద్య వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా లేదా అని అక్కడి మెడికల్ ఆఫీసర్ను అడిగారు. సిబ్బంది అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి సిబ్బంద%విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని సిగ్నల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఆసుపత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషెంట్ ఇన్ పేషెంట్లు వస్తున్నారని డాక్టర్ను ప్రశ్నించడం జరిగిందన్నారు ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కూడా వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని శుభ్రంగా ఉంచాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డయలస్ ..మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### మణికొండ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు

### మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 16 పార్కులలో వనమహోత్సవ కార్యక్రమం

### మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో కలిసి మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు



**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మణికొండ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 16 పార్కులలో ..మిగతా 2లో

## బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా ఆదరణ కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 25( ప్రజా జ్యోతి):** జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాజకీయ ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ల హేతు బద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ ..మిగతా 2లో



## ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** మన్సూరా బాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామహిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నందు నూతన ఓపెన్ జిమ్ మరియు చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం.ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని ..మిగతా 2లో

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నాయని ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక పని కూడా చేయలేదని ఇవి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ, రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అందుకు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే దిశగా వెళ్లాలని సూచించారు.

## బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ...బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని , ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో  118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించినట్లు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, వివిధ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్, సత్యనారాయణ, ఫెరోజ్, రాజేంద్ర గౌడ్, అనిల్ యాదవ్, మహిపాల్,  సతీష్ లు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం



**మొదటి పేజీ తరువాయి...**

కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత,విజయ్ భాస్కర్ రెడ్డి,అనిల్ కుమార్,భాస్కర్ యాదవ్ మరియు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు  పాల్గొన్నారు.



# విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి...**

పేషెంట్లకు అవసరమైన నీరు అందించుటకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి మెడికల్ ఆఫీసర్ తీసుకువచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరించాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్





సుమన్ రావును ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రభుత్వ అంచనాలకు తగిన విధంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు దుర్గలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**మొదటి పేజీ తరువాయి...**

వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్ లో ఉన్న అబ్దుల్ కలాం పార్కులో విద్యార్థులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, కాలనీవాసులతో కలిసి





మామిడి చెట్ల మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు ఇంటికి ఐదు మొక్కల చొప్పున నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి ఆక్సిజన్ ను అందించిన వారమవుతామన్నారు. మణికొండ మున్సిపల్ లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి రాష్ట్రంలోనే మణికొండ మున్సిపాలిటీని పర్యావరణంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలలో, వెంచర్లు రోడ్డుకు ఇరువైపులా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ శివ సాయి, సంజయ్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ భారత్ పై అవగాహన సదస్సు



**పరిశుభ్రత పై అందరు అవగాహన కలిగి ఉండాలి**

**ఎంపీడీవో విశ్వప్రసాద్**

**స్వచ్ఛభారత్ జిల్లా ప్రతినిధి కృష్ణ**

తాండూర్ జూలై 25 ప్రజా జ్యోతి:- ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్, స్వచ్ఛభారత్ జిల్లా ప్రతినిధి బృందం సభ్యుడు కృష్ణ విద్యార్థులకు, ప్రజలకు సూచించారు. శుక్రవారం రోజు ఎంపీపీఎస్ మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల (ఎల్ఎఫ్ఎల్) ప్రధానోపాధ్యాయుడు బాబ్య నాయక్ ఆధ్వర్యంలో ప్రతీక సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వచ్చిన అతిథులు పాఠశాలను సందర్శించి ప్రాంగణంలోని పరిసరాలు అలాగే విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్స్,వంట గది, తరగతి గదులు, చెత్త బుట్టలు, తడి చెత్త, పొడిచెత్త వేరు పర్చడం వంటివి పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే విద్యార్థులు భోజనానికి ముందు భోజనం తర్వాత కూడచేతులను సబ్బు, లిక్విడ్ వంటి వాటితో శుభ్రపరచుకోనే విధానంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్ విధివిధానాలకు అనుకూలంగా ఉన్నయని గ్రహించిన అతిథులు ఉపాధ్యాయులను



అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరంతరయంగా స్వచ్ఛభారత్ విధివిధానాలను అమలుపరిచే విధంగా స్థానిక ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అంతే గాకుండ ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ ఇండియా ప్రతినిధి రవి, జాతీయ ఉపాధి హామీ పథకం అధికారి మధుసూదన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ , ఘని కార్మిక సంఘం అధ్యక్షుడు పందరి ,మంగమ్మ, ఉపాధ్యాయులు చంద్రకాంత్, భరత్,రవి కుమార్, మనీష, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మండల. బి ఆర్. ఎస్ సీనియర్ నాయకులు పీజీ మల్లయ్య**

మోమిన్ పే ట్ జూలై25( ప్రజా జ్యోతి) ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల. బి ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పీజీ మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు భారీ వర్షాల దృశ్య ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తమై ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హితువు పలికారు కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు వెళ్లాలని సూచించారు అద్భుతంగా ప్రవహిస్తున్న వాగులో కాలువలు చెరువుల వద్దకు వెళ్ళవద్దని తెలిపారు చెట్ల కింద పాడైన భవనాల క్రింద శిధిలా వస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దని అన్నారు విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని వెల్లడించారు వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు

# ఓబీసీ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ఆమోదించాలి







**కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల డిమాండ్**

**న్యూఢిల్లీ లోని భాగిదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఛలో ఢిల్లీ భాగీదారీ న్యాయ సమ్మేళనం- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం లో భాగంగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలతో, నాయకులతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, కుల గణన సర్వే శాస్త్రీయబద్ధంగా చేసిన తీరుపై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య, ఆర్థికంగా ఓబీసీ ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరమని పేర్కొన్నారు. దీనికోసం రాష్ట్రం పంపిన బిల్లులు ఆమోదానికి కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.

## నూతన ఎస్ఐని ఘనంగా సన్మానించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడునర్సిరెడ్డి



బషీరాబాద్ జూలై 25 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ నుమన్ అలీని శుక్రవారం రోజు బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్) ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జమీర్, ఆనంద్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్





యాలాల్ జూలై 25 ప్రజా జ్యోతి యాలాల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ శుక్రవారం ఎమ్మార్వో వెంకటస్వామి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తూ తరగతులు ఏ విధంగా జరుగుతున్నాయని, తినడానికి అందించే ఆహార పదార్థాలు ఇలా ఉన్నాయని అడిగితెలిసిస్తున్నారు. వంటశాలలో వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వండడానికి తెచ్చిన కూరగాయలు వాటి నాణ్యతను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా విద్యార్థులు ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ కృష్ణవేణి నాగరాణి రజిత మమత పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు





బషీరాబాద్ జూలై 25 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం కొర్విచెడ్ (గని)గ్రామానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చొరవతో నీటి సమస్య ఉండడంతో బోరు మంజూరు చేశారు. ఈ సందర్భంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామస్తులు కలిసి కొబ్బరికాయ కొట్టి బోర్వెల్ ప్రారంభించారు .ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే మా గ్రామానికి మంచినీటి సమస్యను తీర్చడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, పూజారి రాములు, దుర్గప్ప గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లాల్ మహమ్మద్,



**ధారూర్ జులై 25(ప్రజా జ్యోతి)** ఇటీవలే ధారూర్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన యస్, రాఘవేందర్ ను శుక్రవారం నాడు వికారాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లాల్ మొహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంబడి నాగసముందర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల్లి వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మదారి యాదప్ప,జబ్బర్,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## కళకళలాడుతున్న పంటలు,

### ధారూర్ మండలంలో పెరుగుతున్న పత్తి పంటలు.



**ధారూర్ జులై 25(ప్రజా జ్యోతి)** పంటల సీజన్ అలస్యమైన ప్రస్తుతం పంటలు బాగున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పత్తి, సోయాబీన్,కంది,పెసర మినుము పెరిగి పంటలు కళకళలాడుతున్నాయి. రైతులు విత్తనాలు వేసినా నాటినుండి వర్షాలు కురుస్తుండడంతో పంటలు ఏపుగా పెరుగుతున్నాయి. మండలంలో అన్ని గ్రామాలలో రైతులు వేసిన తదితర పంటలు ఏపుగా పెరుగుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ తేడాది భారీ వర్షాలతో చేతికొచ్చిన పంటలు నీట మునిగాయి ఎవుసం కలసి వచ్చి ఈసారైనా పంటలు బాగా పండాలని రైతులు కోరుకుంటున్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి..





**పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల కార్యశీల లో భాగంగా బిజేపి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ శ్యామ్ సుందర్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కె.రవిగౌడ్, జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగాలని సూచించారు. బీజేపీ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్నారు. కార్యకర్తలు పార్టీకి కొండంత బలం అని, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షుడు వి రాము యాదవ్, టెలికాం అడ్వైసర్ పెంటయ్య గుప్తా, కె. నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శులు జె.రమేశ్, వీరేశం, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, , జనార్ధన్ రెడ్డి, మండల ఉప అధ్యక్షులు మల్లేశం, నారాయణ, యు బీమయ్య, బూత్ అధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బనకచర్ల జలదోపిడిని అడ్డుకుందాం



**కొడంగల్ జూలై 25 ప్రజా జ్యోతి న్యూస్ ::** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమంగా గోదావరి జలాలను బనకచర్లకు తరలించకపోతున్నారని దానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించవలసిన అవసరం ఉందని బిఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు కోట్ల మహిపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు, కోడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి బనకచర్ల జల దోపిడీని అడ్డుకోవాలని కరపత్రల ఆవిష్కరణ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్టాన్ని సాదించుకున్నదే నీళ్ళు,నిధులు, నియామకాలు అనే నినాదం మీదనే తెలంగాణ ఉద్యమం జరిగిందని సాదించుకున్న రాష్ట్టాన్ని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారని అన్నారు,తెలంగాణ రాష్ట్టానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మళ్ళీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పటి పరిస్థితులను తీసుకోచ్చారని చంద్రబాబు, రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడే విధంగా గోదావరిలో తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాలంటే విద్యార్దులు అందరూ చైతన్యం అయి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని విద్యార్దులకు పిలుపునిచ్చారు, గోదావరి,కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు ,కేంద్రం జల సంఘం,అనుమతులు లేకుండా. .అపెక్స్ కౌన్సిల్ లో చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించరదని, కాని ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవి లెక్కచేయకుండా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడన్నారు,

ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తున్నదని, ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కూడా సమకూరుస్తున్నదని అన్నారు,

ఈ కుట్రలను అడ్డుకోవడానికి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్వి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలను చేపడుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు రవి గౌడ్. మల్లేష్ గౌడ్. తలారి మల్లేష్. రాజశేఖర్. అఖిం. మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ అండ్ క్లినిక్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 25 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులో శుక్రవారం శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ అండ్ క్లినిక్ ను ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్, శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ నిర్వాహకులు మొర్రి మల్లేష్,మెండే మల్లేష్, ఉప్పుల మత్స్యగిరి, కంబాలపల్లి కృష్ణ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల కోసం కుంట్లూరు రోడ్డులో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వినియోగదారులకు నాణ్యతతో కూడిన మందులను సరసమైన ధరలకు అందిస్తూ వారి ఆదరభిమానాలు చూరగొనాలన్నారు. అనంతరం శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ నిర్వాహకులు మొర్రి మల్లేష్, మెండే మల్లేష్, ఉప్పుల మత్స్యగిరి, కంబాలపల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రారంభోత్సవం సందర్భంగా తమ కస్టమర్ల కోసం అన్ని మందులపై 20 శాతం, సర్జికల్ ఐటమ్స్ పై 40 శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ క్లినిక్ కు వచ్చే కస్టమర్లకు ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉచితంగా హెూమ్ డెలివరీ సౌకర్యం కూడా ఉంటుందని వారు తెలిపారు. ఒకసారి తమ డ్రగ్స్ హౌస్ విచ్చేసి తమ మందుల యొక్క నాణ్యతను ధరలను పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నరసింహ, వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న గౌని శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నగౌని రవీందర్ గౌడ్, పరమేశ్వరి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందవరం చౌడేశ్వరి మాత జయంతోత్సవం



**కొడంగల్ జూలై 25 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ పురపాలిక కేంద్రంలో యాద్గిర్ రోడ్డులో కీర్తిశేషులు సంకారపు నారాయణస్వామి పొలములో తమ కుల దైవం కంది కొమ్మకు స్వయంభుగా నాగదేవత రూపంలో అవతరించిందని తమ తండ్రి ఎప్పుడూ అమ్మవారిని కొలుస్తూ అమ్మవారి ధ్యాసలోనే ఉండడంతో అమ్మవారు స్వయంభుగా తమ పొలంలో వేలిసిందని అనంతర కాలంలో అమ్మవారికి గుడి నిర్మించి అమ్మవారి స్థాపన భావించామని ప్రతి సంవత్సరం ఆషాడ మాసం చివరి రోజున అమ్మవారి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతోందని కీర్తిశేషులు సంకారపు నారాయణస్వామి కుమారులు ప్రవీణ్, శివకుమార్ లు తెలిపారు. అమ్మవారి జయంతోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున 5 గంటలకు అమ్మవారి సుప్రభాత సేవ , పంచామృతాభిషేకం మధ్యాహ్నం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు , సాయంకాలం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించి అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ గౌరవ సలహాదారు మంచన్పల్లి నర్సింలు , మరియు భక్తజనులు తదితరులు పాల్గొన్నారు .

## హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా నడుపుతున్న

# సాంకేతిక కాలేజీలు

**హెచ్ఎండీఏ పరిధిలోని ఏ ఒక్క సాంకేతిక కళాశాలకు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ లేదు**

**2008 యాక్ట్ ప్రకారం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న సాంకేతిక కాలేజీలకు బిల్డింగ్ అనుమతులు తప్పనిసరి**

**ఇప్పటికీ చాలా కాలేజీల భూములు వ్యవసాయ భూములుగానే చెలామణి అవుతున్నాయి**

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యాలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి**

**తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్**



**హైదరాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాంకేతిక కాలేజీలు ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కాలేజ్ ల బిల్డింగ్ లకి హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా నడుపుతున్న కాలేజీలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండీఏ యాక్ట్ 2008 ప్రకారంగా హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న సాంకేతిక కాలేజీలకు బిల్డింగ్ అనుమతులు తప్పనిసరి చేసిందని, అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క కళాశాలకి అనుమతులు లేవని అన్నారు. కొన్ని కాలేజీలు అప్లై చేసుకున్నాయి కానీ అవి యాక్ట్ కు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. అనగా ఆ భూమిలాగా లేక పోవడం అది వ్యవసాయ భూమి గానే ఉండడం గమన్హారం అన్నారు. ఇప్పటికీ చాలా కాలేజీల భూములు వ్యవసాయ భూములుగానే చెలామణి అవుతున్నాయని స్పష్టంగా అర్థం అవుతుందని పేర్కొన్నారు. కొన్ని కాలేజీలు జీవో నెం.111 లో ఉన్నాయని, వాటికి అయితే మరింత డేంజర్ జన్ లో ఉన్నాయన్నారు. కాలేజీలకి బిల్డింగ్ అక్యూపెన్సీ సర్టిఫికెట్స్ లేవని అన్నారు. కొన్ని కాలేజ్ లు డమ్మీ సర్టిఫికెట్స్ తయారు చేసారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి తీసుకున్నట్టు లెటర్ లు ఇచ్చారని, వాస్తవానికి ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో అయితే టౌన్ ప్లానింగ్ అధికారితో గ్రామీణ ప్రాంతాల్లో అయితే డిస్ట్రిక్ట్ ప్లానింగ్ అధికారితో అక్యూ పెన్సీ సర్టిఫికెట్స్ తీసుకోవాలని, కానీ అలా ఎక్కడ జరగడం లేదన్నారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులవుతారు? విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ ఒక్క కళాశాలకు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ లేదన్నారు. కారణం బిల్డింగ్ అక్యూపెన్సీ సర్టిఫికెట్స్ ఉంటేనే అది అప్లై చేయడానికి వీలుగా ఉంటుందన్నారు.

## శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు




**కుల్కచర్ల మండలం జులై 25 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండలం బండావెల్కచర్ల గ్రామంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉండి మొత్తం రూపాయలు 146255 రావడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవదాయ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రణీత్ కుమార్ ఈవో బాల నరసయ్య గారు ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి మరియు సాంబశివ సేవ సమితి కార్యకర్తలు ఆలయ కమిటీ ధర్మకర్తలు పూజారి పాండు శర్మ దశరథం రామస్వామి రాములు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## శిథిలావస్థలో టేకుల గడ్డ తాండ సర్కారు బడి




**కొడంగల్ జులై 25 ప్రజా జ్యోతి న్యూస్ ::** విద్యతోనే దేశాభివద్ధి సాధ్యం, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తాం, నాడు-నేడుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని అంటూ ముఖ్యమంత్రి నుంచి కింది స్థాయి నాయకుడు, అధికారుల వరకూ ప్రతిరోజూ ఇస్తున్న ప్రకటనలు ఇవి. ప్రజాప్రతినిధులు, అధికారుల ఊకదంపుడు ఉపన్యాసాలకు క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతనే ఉండట్లేదు. ఆచరణలో మాత్రం తూతూమంత్రంగా ఉందని ఎప్పుడు కూలుతాయే తెలియని భవనాల్లో ప్రాణలను అరిచేతిలో పట్టుకుని విద్యనభ్యసిస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు, బోంరాస్ పేట్ మండలం టేకుల గడ్డ తాండ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు 20 మంది విద్యార్థులు విద్యనుఅభ్యసిస్తున్నారు. ఐదు తరగతుల నిర్వహణకు ఐదు తరగతి గదులు కావాల్సి ఉంది. కాని ప్రస్తుతం ఈ పాఠశాలలో ఒక తరగతి గది మాత్రమే ఉంది. ఇప్పటికే శ్లాబ్ పెచ్చులూడి కింద పడుతోంది. దీంతో శ్లాబు ఎప్పుడు పడిపోతుందోనని ఉపాధ్యాయుడు, విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే గదిలో తరగతులను ఒకే ఉపాధ్యాయుడు నిర్వహిస్తున్నారు. ఇంత సమస్యలున్నప్పటికీ నాడు-నేడు ఈ పాఠశాలకు చోటు దక్కలేదు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిలమైన పాఠశాల పై తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థులు, తల్లిదండ్రులు. ఎప్పుడు కూలిపడుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులను పంపించేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. కొత్త పాఠశాలను నిర్మించాలని, పాఠశాల మరమ్మతులు చేపట్టాలని, లేదంటే భవనం మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు ఇలాగే కొనసాగితే స్లాబ్ పూర్తిగా దెబ్బతిని విద్యార్థులపై పడిపోయే ప్రభావం ఉందని, అధికారులు పాఠశాలను సందర్శించి సమస్య పరిష్కారానికి మార్గం అధికారులు పాఠశాలను సందర్శించి చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**దౌల్తాబాద్, జులై 25(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోనిచల్లాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాట్లాడుతూ వెనుకబడినటువంటి నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోయే కాలంలో మరెన్నో ఇందిమ్మ ఇళ్ళను అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్. గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి రాజప్ప.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు. సీనియర్ నాయకులు వద్ది శరణయ్య విజయ్ కుమార్. రాజ్ న్యూస్ రిపోర్టర్ నల్గొండ చంద్ర శేఖర్. కోస్గి బాల్ రాజ్.అల్లపురం రమేష్ కొలుముల శ్యామప్ప. చింతకాయల మహిపాల్. గ్యాంగ్ రవి. సుంకరి శ్రీనివాస్.కొలుముల రాజు. వద్ల బ్రమ్మం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**భోజనం నాణ్యత విషయంలో ఉపేక్షించేది లేదు మండల స్పెషల్ అధికారి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో ఉషశ్రీ**



**కొడంగల్ జులై 25 ప్రజా జ్యోతి న్యూస్ :** కస్తూరిబా గాంధీ పాఠశాలలో భోజనాన్ని శుక్రవారం ఎంపీడీవో ఉషశ్రీ, ఎఫ్ ఆర్ వో సవిత లతో కలిసి మండల ప్రత్యేక అధికారి జ్ఞానేశ్వర్ తనిఖీ చేశారు, భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలావుందీ అని అడిగి తెలుసుకున్నారు, వంటగదిని పరిశీలించి భోజనం నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పు, కారం, మంచి నూనె ఇతర సామగ్రి నాణ్యత కలిగి ఉండాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. పరిశుభ్రమైన వంట గదిలో భోజనం చేసేలాచర్యలు తీసుకోవాలని, సురక్షిత త్రాగునీరు ఏర్పాటు చేసి భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కునేలా తగిన సూచనలు చేయాలన్నారు, విద్యార్థులు తినే భోజనం వండే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు, భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలన్నారు , మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు . ఉపాధ్యాయులు కూడా మధ్యాహ్న భోజనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్యను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి



**బషీరాబాద్ జూలై 25 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోని రెడ్డిగానాపూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకొని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలేట్ రోహిత్ రెడ్డి బాబాయ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, బషీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజుపటేల్, శుక్రవారం రోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ మొదటి వార్షికోత్సవం

**చైర్మన్ ఎరుకల విశ్వనాథ్**



**ఎల్బీనగర్జులై 25ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ లోని శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఎరుకుల మల్లేష్ మాట్లాడుతూ ఆలయంలో నిత్యం పూజలు అభిషేకాలు తీర్థప్రసాదాలు ప్రతినిత్యం అందించబడునని ఈ సందర్భంగా అన్నారు ఆలయం వార్షికోత్సవం సందర్భంగా బోనాలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా చెప్పారు

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ జులై 25(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేందుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ (విపిఓ) వ్యవస్థ చాలా కీలకం



**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**



**పరిగి, జూలై 25 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి శనివారం పరిగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ లోపల రికార్డులను తనిఖీ చేసి, అక్కడి పోలీస్ సిబ్బందితో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో, నిబద్ధతతో తమ విధులను నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేందుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ (విపిఓ) వ్యవస్థ చాలా కీలకమని ఆయన ఉద్ఘాటించారు. విపిఓ లుగా ఉన్న పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామం యొక్క అన్ని వివరాలను తెలుసుకుని, ప్రజలతో స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించుకోవాలని ఆదేశించారు.

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో విపిఓల పాత్ర అత్యంత కీలకమని, గ్రామస్తుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న సంఘటనలను కూడా తక్కువ అంచనా వేయకుండా, వాటిపై నిఘా ఉంచాలని సూచించారు. యువతను తప్పుదోవ పట్టించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. మహిళలు, పిల్లల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారిపై జరిగే నేరాలను అరికట్టడంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు.దొంగతనాల కేసుల పట్ల ప్రత్యేక చొరవ చూపి, వాటిని త్వరగా ఛేదించడానికి కృషి చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న గంజాయి రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి, నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలలో సీసీటీవీ ఆవశ్యకతపై అవగాహన పెంచి, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీసీటీవీలను ఏర్పాటు చేయించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించడంలోనూ, వాటిపై తక్షణమే స్పందించడంలోనూ పోలీసులు చురుకుగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని నేరాలను ఛేదించడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమం లో పరిగి, సబ్ డివిజన్, డియస్పి శ్రీనివాస్, పరిగి, సర్కిల్ ఇన్స్పెక్టర్ , శ్రీనివాస్ రెడ్డి, పరిగి పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ మోహన్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

**ఉప్పర్ పల్లిలో అనుమతి లేని సెల్లర్ సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు**





**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి)** అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లి పిల్లర్ నెంబర్ 182 ఆపోజిట్ సర్వేనెంబర్ 13 ప్లాట్ నెంబర్ 3,4 లో ఎలాంటి అనుమతి లేకుండా సెల్లర్ తీసి నిర్మాణం చేపడుతున్నారని గుర్తించి శుక్రవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో సీజ్ చేసిన రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తొవ్వి నిర్మాణం చేపడుతున్నారని అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లి పిల్లర్ నెంబర్ 182 ఆపోజిట్ సర్వేనెంబర్ 13 ప్లాట్ నెంబర్ 3,4 లో ఎలాంటి అనుమతి లేకుండా సెల్లర్ తీసి నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు రావడంతో అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టొద్దని చేయబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన వినకుండా నిర్మాణం చేపట్టడంతో శుక్రవారం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం నుండి వెళ్లి సీజ్ చేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలన్నింటిని భవిష్యత్తులో చర్యలు భాగంగా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అనుమతులు తీసుకుంటే అనుమతులకు లోబడే నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనుమతి లేకుండా ఎవరు నిర్మాణాలు చేపట్ట వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తే సీజ్ చేయడం గాని, కూల్చి వేయడం గాని జరుగుతాయి కాబట్టి, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనుమతులు తీసుకోండి సక్రమంగా నిర్మాణం చేసుకోవాలన్నారు. అనుమతులు తీసుకొని నిబంధనల ప్రకారం రోడ్డుకు సెట్ బ్యాక్ ఫాలో అవుతూ నిర్మాణం చేపట్టాలని జిహెచ్ఎంసికి సహకరించాలని, ఇంటి యజమానులను, బిల్డర్లను కోరుతున్నామన్నారు.

## పాఠశాల విద్యాభివృద్ధి, ఉపాధ్యాయుల

# సామాజిక బాధ్యత

**వన మహోత్సవంలో ప్రతి విద్యార్థితో ఒక మొక్క నాటించాలి**

**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీందర్ రావు**

**శంషాబాద్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో సుశిందర్ రావు**







**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి)**
పాఠశాల విద్యాభివృద్ధి, ఉపాధ్యాయుల సామాజిక బాధ్యత అని రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీందర్ రావు అన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న కాంప్లెక్స్ స్థాయి సమావేశాలలో భాగంగ శుక్రవారం రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీందర్ రావు శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు తొండుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేసి విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని మధ్యాహ్న భోజనం పథకాన్ని వంటకాలను స్వయంగా పరిశీలించి, అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగ విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ టెస్ట్ నిర్వహణ పైన ఉపాధ్యాయులను సమీక్షించారు.అనంతరం ఒకటవ తరగతి నూతన విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన కార్యాచరణ విద్యప్రవేశ్ ఆవశ్యకత, దాని ప్రాధాన్యత గూర్చి ఉపాధ్యాయులతో చర్చించారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం శంషాబాద్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసిన భవిత కేంద్రం లో విద్యార్థులకు అందిస్తున్న ఫిజియోథెరపీ చికిత్స ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూప్రస్తుత పాఠశాలలో గ్రంథాలయ ప్రాధాన్యత, విద్యార్థులలో గ్రంథాలయాలు సంబంధిత కార్యక్రమాలు అమలు పైన ఉపాధ్యాయులను సమీక్షించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విధిగా అన్ని పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలు ప్రజలలో తీసుకెళ్ళి ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని పేర్కొన్నారు.వన మహోత్సవంలో భాగంగా ప్రతి విద్యార్థితో ఒక మొక్కను నాటించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మేను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని , స్థలం ఉన్న పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, జిల్లా కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకటేష్, రిసోర్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గంధం గూడ ప్రధాన రహదారి పనులు చేపట్టాలి

**బైరాగి గూడ లోని పార్కును అభివృద్ధి చేయాలి**

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు వినతి పత్రం అందించిన కాలనీవాసులు**



**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి)**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ ప్రధాన రహదారి పనులు చేపట్టాలని, బైరాగి గూడా లోని డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ సొసైటీలో ప్రభుత్వ స్థలం ఉంది దానిని పార్కుగా అభివృద్ధి చేయాలని కోరుతూ శుక్రవారం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బండ్లగూడ, హైదర్ షాకోట్ నుండి గంధం కూడా వెళ్లాలంటే ప్రజలు వాహనదారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గతంలో వేసిన రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్డును పునరుద్ధరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలన్నారు. బైరాగి గూడా లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ప్రభుత్వ స్థలం ఉందని ఆ కాలనీలో ఉంటున్న వారికి ఆ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలని అన్నారు.వీలైనంత త్వరగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ కోరడం జరిగిందన్నారు. దీనికి కమిషనర్ శరత్ చంద్ర వీలైనంత త్వరగా రోడ్డుపనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ గౌడ్, రాంప్రసాద్, చిట్టిబాబు, శాంత కుమార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం సమైక్యత గొంతు

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**


**బీసీ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించాలి**



**శేరిలింగంపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు,ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో,జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమక్షంలో ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన భాగీదారీ న్యాయ సమ్మేళనంలో తదితర డివిజన్ ల కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కామెంట్స్.. అణగారిన వర్గాల సామాజిక, విద్యా,ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత,బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమంపై సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు.బీసీ బిల్లును పార్లమెంట్ లోఆమోదించి.. 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్.ఓబీసీల అభివృద్ధి కోసం మాట్లాడే ప్రతి గలం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మంత్రులు,బీసీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు,కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు,బీసీ సంఘాల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ నగరం పాలక సంస్థను ఎమ్మెల్యే వ్యక్తిగత ఆదేశాలకు వాడకండి

**కార్పొరేటర్ రోజాదేవి ఆగ్రహం వ్యక్తం**



**కూకట్ పల్లి, జులై 25 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో జీహెచ్ఎంసీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేయు స్థలం కార్పొరేటర్కు సమాచారం లేకుండా నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని, ఎమ్మెల్యే ప్రోద్బలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడమనేది ప్రజాప్రతినిధుల హక్కులకు విరుద్ధమని ఇదే తీరుతో సాగితే ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత10 నెలల క్రితం మంజూరైన అనుపమ బ్యాక్ సైడ్ సిమెంట్ రోడ్లు పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అడ్డుకోవడం వలన వర్షం పడ్డప్పుడు రెండు ఫీట్లు నీళ్లు నిలవడం వలనప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, కావున వెంటనే రోడ్డు పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలని, అలాగే వడ్డేపల్లి ఎన్క్లేవ్ దగ్గర నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా వేసిన కల్వర్టు, రోడ్డు లో స్ట్రీట్ లైట్స్ అమర్చాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జోనల్ కమిషనర్కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## నర్సులే సమాజానికి అదృశ్య శక్తులు

**మహిళా దక్షతా సమితి స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**నాలుగో బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులకు స్నాతకోత్సవం**



**హైదరాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి) :** నర్సులే సమాజానికి అదృశ్య శక్తులని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం మహిళా దక్షతా సమితి(ఎండీఎస్) విద్యా సంస్థలు, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుంచి బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రుల నాలుగో స్నాతకోత్సవం నగరంలో ఘనంగా నిర్వహించినట్లు ఎండీఎస్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేవలం డిగ్రీలు తీసుకోవడమే కాదు, సాధికారతతో కూడిన మహిళలుగా ఈ సమాజానికి చికిత్స చేయడానికి అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. మరో అతిథి ఆర్‌జీవీఆర్‌ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీసుఅకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ ఐపిఎస్ మాట్లాడుతూ నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం కాదని, అదో దైవకార్యం లాంటిదన్నారు. విశిష్ట అతిథులుగా వసుధ ఫార్మా కెమ్ లిమిటెడ్ సీఎండీ మంతెన వెంకట రామరాజు, సజ్జన్ కుమార్ గోయెంకా, డాక్టర్ మహేష్ తపాడియా, సుభాష్ గోయెంకాజీ, ఎండీఎస్ ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి, సుమన్, విమలా భద్రుకా, మున్నా జెగెతియ, శారదా గుప్తా, జయా బహేతి, షీలా సొంతాలియా, అనిత్ అగర్వాల్, లక్ష్మి కుమార, రాజశ్రీ జైన్, జ్ఞానవతి షరాఫ్, డాక్టర్ ఆకాష్ అగర్వాల్, లలిత్ కుమార్ అగర్వాల్, శ్యాం సుందర్ ముందాడ, శకుంతల పాల్గొన్నారు.

**ఢిల్లీ ఇందిరా భవన్ లో సిఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, బీసీ బిల్లులు, ఆర్డినెన్స్ అమలుపై సమగ్ర నివేదికను కాంగ్రెస్ అగ్రనేతలకు సమర్పించే ప్రెజెంటేషన్ లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొననున్నారు.**



**కుత్బుల్లాపూర్ జులై 25(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఆమోదించుకున్న బీసీ రిజర్వేషన్ల అమలు, శాస్త్రీయంగా నిర్వహించిన కుల గణన, బీసీ ఆర్డినేన్స్ వంటి అంశాలు కేంద్రానికి పంపిన సందర్భంగా వాటిని గౌరవనీయ రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రంపై దృష్టి సారించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహంతో కాంగ్రెస్ హైకమాండ్ లోతైన చర్చలు జర్పనున్నారు..పై చిత్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్న ప్రభాకర్ గౌడ్, వాకిటి శ్రీహరి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బొమ్మ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటాం

**బీసీల రిజర్వేషన్లలో ముస్లింలకు కేటాయింపు ఎలా...?**

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు**

**ఎన్.రామచందర్ రావు**

**రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు కి స్వాగతం పలికిన**

**అందెల శ్రీరాములు యాదవ్**







**మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలను గెలుచుకుంటాం అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు. తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం నాడు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వ రం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రా ంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, నూతనంగా నిర్మించి నటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో చలో వేములవాడ



**కూకట్ పల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి) :** సర్దార్ పుట్టాం పురుషోత్తంరావు పటేల్, రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్రం నలుమూలల నుండి కుల బాంధవులు హైదరాబాదు నుండి శుక్రవారం బయలుదేరి వేములవాడకు మధ్యాహ్నం చేరుకొని కుల బాంధవులు అందరూ కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొని, అక్కడినుంచి శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించి అనంతరం వేములవాడ తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని మండలాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని పట్టణాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్నిగ్రామాల అధ్యక్షులు కార్యవర్గాలు, కూకట్ పల్లి నియోజవర్గం నుంచి తూము మనోజ్ కుమార్, యంజాల పద్మయ్య, బాష్టిశెట్టి నర్సింగ్ రావు, జిల్లా అజిత్ రావు, గున్నాల వినోద్, తూము వివేక్, ఆకుల బాలకృష్ణ, తెల్ల హరికృష్ణ, సప్పిడి వెంకటేష్,

పోలీస్ శీను, తూము శ్రీనివాస్, కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ తూము మనోజ్ కుమార్ కార్యదర్శి గా యంజాల పద్మయ్య కార్యనిర్వక కార్యదర్శి గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన వారిద్దరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్నూరు కాపు అభ్యున్నతకు పాటుపడాలని, రాజకీయ రంగంలో మున్నూరు కాపులు ఎదిగేవిధంగా ప్రణాళికలు రూపొందించి రాజాధికార దిశగా మున్నూరు కాపులను తీసుకెళ్లాలని కోరారు.



# శిధిలావస్థలో తరగతి గదులు
# పట్టించుకోని ప్రభుత్వం


**మండల ఉపాధ్యక్షులు సభావట్ భాస్కర్ నాయక్**

**వర్షాలతో ఎప్పుడు కూలుతాయోనని ఆందోళన**

**కొత్త బిల్డింగ్ నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**నిధులు మంజూరు చేసి కొత్త భవనాలు నిర్మించాలి**

**లేదంటే విద్యార్థుల తల్లిదండ్రులతో ఆందోళనకు దిగుతాం**



యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి): ఇప్పటికే పాఠశాలలో తరగతి గదులు శిధిలమైపోయాయని ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఏ ప్రమాదం పొంచి ఉందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. మంతన్ గౌరెల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు శిధిలావస్థలోనున్న తరగతి గదుల్ని సందర్శించారు. మండల ఉపాధ్యక్షులు సభావట్ భాస్కర్ నాయక్ మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు మరింత ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న పాఠశాలలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయని అన్నారు. తరగతి గదులనునిర్మించి దాదాపు 50 ఏళ్లు గడుస్తున్నా శిథిలమైపోయిన గదులకు బదులు కొత్త భవనాలు నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్రామంలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య మరింత పెరిగిందని శిథిలమైపోయిన తరగతి గదులతో పాఠశాలకు పంపేందుకు వెనకడుగు వేస్తున్నారని అన్నారు. మరోవైపు తరగతి గదులు దయనీయ పరిస్థితుల్లో ఉండడంతో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల్ని అప్పు చేసి ప్రైవేటు బడులకు పంపుతున్నారని అన్నారు. వర్షాల నేపథ్యంలో విద్యార్థులు భయం గుప్పిట్లో బడికి వెళు తున్నారని అన్నారు. 5 తరగతి గదులకు, వంట గదులకు తక్షణమే నిధులు మంజూరు చేసి కొత్త తరగతి గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాయకులు బట్టు జంగయ్య ,కే కుమార్, చందు నాయక్ సందర్శించిన వారిలో ఉన్నారు.

## నేడు అలయ్ బలయ్ - అతిథిలుకు మాధవరం కాంతారావు ఆహ్వానం



కూకట్ పల్లి, జులై 25 (ప్రజా జ్యోతి) :వర్గీకరణకు కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు, మనందరి ప్రియతమ నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన, చేస్తున్న సేవలు గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకి పద్మశ్రీ అవార్డు అందించిన శుభ సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు ఓల్డ్ బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మానం (అలయ్-బలయ్) కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సభాస్థలాన్ని ఆయన పరిశీలించారు, అనంతరం కమిటీ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇక ఈ అలయ్ భలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవుతున్నారనిఅదేవిధంగా రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు సైతం హాజరవుతున్నారని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే కార్యక్రమాలు అలయ్ బలయ్ లో ఉంటాయనీ, కులం, మతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మిత్ర మండలి విజ్ఞప్తి చేసింది.

# భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించిన బోర్డు సభ్యురాలు



తిరుమలగిరి జులై 25 (ప్రజా జ్యోతి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు 2వ వార్డులోని ఇందిరమ్మ నగర్ లోని 3ప్రాంతాల్లో 15లక్షల బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నిధుల మంజూరుకై కంటోన్మెంట్ బోర్డు సిఈఓ ప్రత్యేక కృషి చేసారని అన్నారు. 2వ వార్డులోని కోమటి నాగయ్య,పాత రావి చెట్టు వీధులు,అర్జున్ నగర్ ప్రాంతాల్లో ప్రత్యేక నిధులతో యుద్ధప్రాతిపదికన ఈ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. కంటోన్మెంట్ లోని వార్డులలో ఎటువంటి సమస్య నెలకొన్న తాము ముందు ఉండి వాటిని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. వార్డుల అభివృద్ధికి మల్కాజ్ గిరి ఈటల రాజేందర్ సహకారం మరువలేనిదని,ఆయన కృషి వల్ల కంటోన్మెంట్ బోర్డు నిధికి వచ్చిన 303కోట్లతో రానున్న రోజుల్లో సమస్యరహిత కంటోన్మెంట్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు శ్రవణ్,బిజెపి సీనియర్ నాయకులు మాదరపు అశోక్,శ్యాం,సతీష్, ప్రశాంత్,అనిల్, మహేష్,పరశురామ్,శివ,బలయ్య, నరేందర్,రమేష్,బాబు,భాను స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో హైదరాబాద్ సమస్యలపై 26 న కమిటీ సమావేశం





శేరిలింగంపల్లి, జులై 25 (ప్రజాజ్యోతి): దీర్ఘకాలికంగా ఉన్న అధికారుల పి ఆర్ సి. గెస్ట్ అధికారులకు ఇళ్ల స్థలాలు. హెల్త్ కార్డు ప్రమోషన్లు డిపిసి తదితర సమస్యలపై టిజిఓ హైదరాబాద్ జిల్లా శాఖ హైదరాబాద్ నగర శాఖ సంయుక్తంగా నిర్వహించే ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ శనివారం 26.07.2025 ఎస్సీ భవన్ మాసబ్ ట్యాంక్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం బి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ గంధారి వెంకటేశ్వర్లు,టీజీవో హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు,కార్యదర్శులు ఏమే ఖాదర్. నిరంజన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడలకు సిఈఓ కు అహ్వానం



తిరుమలగిరి జులై 25 (ప్రజా జ్యోతి) మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగష్టు 3న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,రాష్ట్ర కోశాధికారి డి లక్ష్మి లతో కలిసి కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ కు శుక్రవారం ఇన్విటేషన్ కార్డు అందజేసి పోటీలకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతు సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంగా ఉండడానికె మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాపోటీలు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సర్టిఫికెట్,టీ షర్ట్ ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్ జింఖానా క్రీడా మైదానంలో ఒకరోజు నిర్వహించే అథ్లెటిక్స్ పోటీలకు 30సంవత్సరాల నుండి 100సంవత్సరాల వయసుగల మహిళలు,పురుషులు పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడల వలన శరీరధారుఢ్యం పెంపొందడమే కాకుండా వారు మానసికంగా మనో ధైర్యం కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడల నిర్వహనకు జంపన ప్రతాప్ మొదటి నుండి తమకు అండగా ఉంటు సహకారం అందిస్తున్నారని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,ఒలంపిక్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ చామకూర మల్లారెడ్డి,మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర అధ్యక్షులు మర్రి లక్ష్మణ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ యం దేవేందర్ రెడ్డి లు హాజరవుతారని ఆయన తెలిపారు.

## కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**బోనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి**

**కిచ్చెన్నతో భేటీ అయిన కుర్మల్ గూడ వాసులు**



**మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి)** కాలనీల సమస్యలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ కుర్మల్ గూడ జన్నురం కాలనీ వాసులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోద్రమోని మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను కలిశారు.తుక్కుగూడ కార్యాలయంలో పార్క్, మంచినీటి కొరత, స్మశానవాటిక సమస్యలపై కిచ్చెన్నకు వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దాలని కోరారు.బోనాల సందర్భంగా విద్యుత్, వాటర్, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని కేఎల్ఆర్ సూచించారుఅమ్మవారి బోనాలకు రావాలని కిచ్చెన్నగారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానంతో కత్తితో పొడిచి హత్య చేసిన భర్త



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 25 (ప్రజా జ్యోతి)** తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందనే అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను హత్య చేసిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి సొంత అక్క చెల్లెలు అయిన సమ్మక్క(35) తో పాటుగా వాళ్ల సోదరిని వివాహం చేసుకున్నాడు.వీరు సూర్యాపేటలో నివాసం ఉంటున్నారు.ఈ క్రమంలో గత 15 రోజుల క్రితం శ్రీనివాసు చిన్న భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో కుల పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించడం జరిగింది.దీంతో సమ్మక్క శ్రీనివాసుతో కలసి ఉండలేనని చెప్పి అబ్దుల్లాపూర్ మెట్టు బీసీ కాలనీ కి వచ్చి నివసిస్తుంది. ఇదే కాలనీలో నివసిస్తున్న శ్రీనివాస్ వాళ్ళ మేనకోడలు కూతురు పుట్టినరోజు ఉండడంతో సమ్మక్క పుట్టినరోజుకు అక్కడికి వెళ్ళింది. కేక్ కట్ చేస్తున్న సమయంలో అక్కడే ఉన్న సమ్మక్క భర్త శ్రీనివాస్ సమ్మక్కను వెనుక నుండి పొడిచి అక్కడనుండి పారిపోయాడు.సమ్మక్క తీవ్ర గాయాలపాలై ఘటనా స్థలంలోనే మృతి చెందింది. శ్రీనివాస్ మేనకోడలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, సమ్మక్క మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని,అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు మెట్టు పోలీసులు తెలిపారు.

# మున్నూరు కాపుల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేద్దాం

**పార్టీలు వేరైనా కాపులంతా కలిసికట్టుగా ఉండాలి**

**రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావు**

**ఛలో వేములవాడ కార్యక్రమం లో కట్ట మైసమ్మ వద్ద పురుషోత్తం రావు కు ఘన స్వాగతం**



**శామీర్ పేట్, జూలై 25,(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని మున్నూరు కాపులు ఐక్యంగా ముందు సాగాలని, సమిష్టిగానే హక్కులను సాధించుకుందామని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావు అన్నారు.శుక్రవారం చలో వేములవాడ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రాజరాజేశ్వరి గార్డెన్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీతో మేడ్చల్ జిల్లా శామీర్పేటకు చేరుకున్నారు. మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పుటం పురుషోత్తం రావును గజమాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆత్మగౌరవ బాహుట ఎగురవేయడానికి ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. మున్నూరు కాపులందరినీ సంఘటితం చేసి ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తూనే,

మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుదామని అన్నారు.

హైదరాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులతో కలుపుకుంటూ వేములవాడ చేరుకుంటుందని చెప్పారు. వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని బద్ది పోచమ్మకు బోనం సమర్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో సఖ్యతతో ఉంటూనే మన సమస్యలను పరిష్కరించు కుంటామని వెల్లడించారు. పార్టీలు వేరైనా మున్నూరుకాపులంతా కలసికట్టుగా ఉండాలని సూచించారు.చలో వేములవాడకు అనూహ్య స్పందన లభించిందని, సహకరించిన మున్నూరు కాపు సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్ది పెంటన్న, మహిళా నాయకురాలు శివరంజిని, వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్, అపెక్స్ కమిటీ మెంబర్ మీసాల చంద్రన్న,జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనివాస్ , వేల్పుల శ్రీనివాస్ , తోట లక్ష్మణ్, కార్తీక్, సుధాకర్, రమేష్, చంద్రశేఖర్, మధు, క్యాతం రవి, వాసాలమర్రి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.





# “అభివృద్ధి పదంలో మనసురాబాద్

**ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం దిశగా ఓపెన్ జిమ్ ప్రారంభం**

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్ జూలై 25 ప్రజా జ్యోతి ప్రతినిధి** మనసురాబాద్ డివిజన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శ్రీ రామా హిల్స్ కాలనీలో 10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ను స్థానిక కాలనీ వాసులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం త్వరలో 8. లక్షల రూపాయలతో చేపట్టబోయే మరొక్క పార్క్ అభివృద్ధి పనుల్లో భాగంగా పవర్ బోర్ ను అట్టి ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ: ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని కాలనీల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కాలనీ వాసులు, యువతతో పాటు వృద్ధులు కూడా దీనిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.త్వరలో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి పార్కులో పవర్ బోర్, పచ్చదనం, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటదారులు వంటి అంశాల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టితో స్థానికులకు విశ్రాంతి కేంద్రంగా మార్చేలా పార్కును అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ యొక్క శ్రీరామ హిల్స్ కాలనీకి మంజూరైన 4. లక్షల రూపాయలతో మిగిలిపోయి ఉన్న సి సి రోడ్డు అభివృద్ధి పనులను త్వరలోనే మొదలయ్యేట్టుగా చర్యలు తీసుకుంటానని భూగర్భ జలాలు పెరగడానికి డివిజన్లో ఇంకుడు గుంతల ఏర్పాటుకు పెద్దపీట వేస్తామని అన్నారు.ఇలాంటి అభివృద్ధి పనుల చర్యల వల్ల సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవితశైలి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, స్వామి గౌడ్, రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనవేమారెడ్డి, భూపాల్ రెడ్డి రాజయ్య, శివలింగం, పాండు మరియు బిజెపి నాయకులు మునగాల హరీష్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, దామోదర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వెంకటరమణ గౌడ్, రంగారెడ్డి, చంద్రశేఖర్, విష్ణు సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల సాగు రైతుకు ప్రభుత్వ ప్రోత్సాహం

**ఉచిత నారుకు రైతులు ముందస్తు దరఖాస్తు చేసుకోవాలి**

**ఆర్టికల్చర్ అధికారి కీర్తి కృష్ణ**



**చేవెళ్ల జులై 25(ప్రజా జ్యోతి):** టమాటో, వంకాయ, పచ్చిమిర్చి, క్యాబేజి, క్యాలీఫ్లవర్ పంట వేయాలకనుకునే వారు కనీసం 40 నుండి 50 రోజుల ముందస్తు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం చేవెళ్ల ఆర్టికల్చర్ ఆఫీసర్ కీర్తి కృష్ణ తెలిపారు. సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ (సిఓఈ), జీడిమెట్లలో నారు ఉచితంగా పొందవచ్చని ఓ ప్రకటనలో తెలిపారు. అయితే ఇందుకు సొంత ట్రాన్స్పోర్టేషన్ ఖర్చులతో రైతులు (సిఓఈ) జీడిమెట్ల వెళ్లి నారు తెచ్చుకోవలసి ఉంటుందన్నారు. అయితే రైతులు సామూహికంగా దరఖాస్తు చేసుకున్నట్లయితే ట్రాన్స్పోర్ట్ ఖర్చు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. వంకాయలో అంటు ( గ్రాఫ్ట్) మొక్కలు కూడా రాయితీ పై లభిస్తాయన్నారు. ఎకరానికి 2000 నారు మొక్కలు నాటవచ్చని ముల్చింగ్ షీట్,ట్రేల్లిస్ పై వేకోవాలసి ఉంటుందన్నారు. ఇందుకు గాను రైతు ఎకరానికి రూ.5000 డిడి రూపంలో ఎడిహెచ్ సిఓఈ జీడిమెట్ల పేరున చెల్లించాలన్నారు.

**ముల్చింగ్ షీట్ తో తక్కువ కలుపు**

ఎత్తుటి బోదేల మీద డ్రిప్ పైపులు పరుచుకుని ముల్చింగ్ షీట్ వేసి కూరగాయల నారు నాటితే తక్కువ కలుపుతో పాటు నీటి ఉపయోగం సమర్థవంతంగా మొక్కకు అందుతుందన్నారు. అందుకుగాను ముల్చింగ్ షీట్ పై కూడా ఎకరానికి రూ. 6400 రాయితీ లభిస్తుందని చెప్పారు. ముల్చింగ్ షీట్ కొన్న జిఎస్ టీ బిల్ దరఖాస్తు పత్రానికి జత చేయాలనిచెప్పారు. ప్రతి రైతుకు రెండున్నర ఎకరాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

**శాశ్విత పల్ల కడ్డీలు జిఐ వైర్ కు రాయితీ**

బీర, కాకర, దొండ, సోర, పొట్లకాయ లాంటి తీగ జాతి (రన్నర్లు) కూరగాయలు పెంచేందుకు శాశ్వత రాతి ఖడీలు లేదా సిమెంట్ ఖడీల పాతి అల్లిన ఐరన్ తీగ పందిరికి ఎకరానికి లక్ష రూపాయల రాయితీ వస్తుందని తెలియజేశారు. ఎకరానికి 200 ఖడీలు, 15 క్వింటల్స్ జిఐ వైరు పడుతుందని ఒక రైతు రెండున్నర ఎకరాల వరకు రాయితీ పొందగల సదవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. దరఖాస్తు చేయడానికి రైతు పట్టా పాసుబుక్, బ్యాంకు అకౌంట్ బుక్, ఆధార్ కార్డు జీరాక్స్ లు, ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో జత చేసి మీ సంబంధిత ఉద్యాన అధికారికి ఇవ్వాలన్నారు.

## సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్ చేసేవారికి ఇక చెక్

**సీఐ లిక్కీ కృష్ణంరాజు**

**ఫోటో మార్ఫింగ్ తో అశ్లీల చిత్రాలు చేసే వారిపై చర్యలు**

**సోషల్ మీడియా ఖాతాదారులకు పలు సూచనలు**

**హ్యాకింగ్ కు పాల్పడుతున్న వారిపట్ల ఫిర్యాదు చేయాలి**



**యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి):** సామాజిక మాధ్యమాల ఖాతాలు హ్యాక్ చేసేవారికి ఇక నుంచి చెక్ పెట్టనున్నట్లు హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణంరాజు తెలిపారు. సామాజిక మాధ్యమాల ఖాతాలు తరచూ హ్యాకింగ్ కు గురవుతున్న నేపథ్యంలో సిఐ శుక్రవారం సామాజిక మాధ్యమాల ఖాతాదారులకు పలు సూచనలు చేశారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రస్తుతం ప్రజలందరూ సామాజిక మాధ్యమాలను కలిగి ఉన్నారని అన్నారు. అయితే ఈ క్రమంలో సామాజిక మాధ్యమాల ఖాతాలను హ్యాకింగ్ చేస్తూ ఖాతాల ద్వారా ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ ఫోటోలను అశ్లీల చిత్రాలుగా, వీడియోలుగా రూపొందించి వాటిని నేరుగా మళ్లీ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తామని, బ్లాక్ మెయిల్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి భయపడి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంటనే 100 కు కాల్ చేయాలని లేదంటే నేరుగా పీఎస్ లో ఫిర్యాదు చేయాలన్నారు. హ్యాకింగ్, మార్ఫింగులకు పాల్పడే వారి పట్ల పోలీసులు స్పందిస్తారని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. రెండు రోజుల క్రితం ఇలాంటి ఫిర్యాదులు రావడంతో కేసు నమోదు చేసే నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నామన్నారు. “మీ పిల్లలు కేసులో ఇరుక్కున్నారు. వదిలిపెట్టాలంటే డబ్బులు పంపించాలి. మీ పేరు పై మాదక ద్రవ్యాల పార్సెల్ వచ్చింది. మీ పై కేసు కావొద్దు అంటే డబ్బులు పంపించండి” అంటూ బెదిరిస్తారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పల్లకి సేవ

**జెన్నాయి గూడ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన**

**నిమ్మ లక్ష్మీ రవిందర్ రెడ్డి దంపతులు**

**మద్ది అరుణ లక్ష్మారెడ్డి దంపతులు**



**మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో జెన్నాయి గూడ శ్రీ ఛత్రగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా గురువారం సాయంకాలం 07:00 గంటలకు స్వామి వారికి అష్టోత్తర నామార్చన,పల్లకి సేవ, సప్త హారతి వీక్షణం, భజన, తీర్థ ప్రసాద అన్న ప్రసాద వితరణ, రాత్రి 11 గంటలకు ఏకాంతసేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ జెన్నాయి గూడ లక్ష్మీ నరసింహ స్వామి అని భక్తులు నమ్మకంతో ప్రతి అమావాస్యకు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ అమావాస్య పల్లకి సేవ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిమ్మ లక్ష్మీ – రవిందర్ రెడ్డి దంపతులు (భారత్ పెట్రోల్ పంపు రావిరాల వాస్తవ్యులు)తుమ్మలూరు గ్రామానికి చెందిన మద్ది అరుణ–లక్ష్మారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## త్వరలో పవన్ కళ్యాణ్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకుంటారు

**మహేందర్ రెడ్డి**

**హరిహర వీర మల్లు సక్సెస్ తో శ్రీ ఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో జనసేన నాయకులు పూజలు**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్, జూలై 25 ( ప్రజాజ్యోతి):** హరిహర వీర మల్లు సక్సెస్ తో త్వరలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకుంటారని టీటీడీ బోర్డు సభ్యుడు, జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం విడుదలైన పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీర మల్లు సక్సెస్ అవ్వడంతో గబ్బర్ సింగ్ టీం. జనసేన పార్టీ నాయకులతో కలిసి సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళి అమ్మవారి దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో అర్చన చేసి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... కొందరు ఈసినిమాపై విమర్శలు చేస్తున్నారని. ఒక సినిమాను సినిమాలాగానే చూడాలి కాని కొందరు పనిగట్టుకుని విమర్శిస్తున్నారని అది తగదన్నారు. త్వరలో దేశంలో యాక్టివ్ పాలిటిక్స్ లో పవన్ కళ్యాణ్ గారు ఉంటారన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షులు రాధారం రాజలింగం, కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి ప్రేమ్ కుమార్. తెలంగాణ వీర మహిళ చైర్మన్ మండపాక కావ్య, నాయకులు దామోదర్ రెడ్డి, సురేష్ రెడ్డి, వీర్ల రమేష్ గబ్బర్ సింగ్ టీమ్ సాయి బాబా, రమేష్, రేన్షన్ రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల పోచమ్మ తల్లి బోనాలు

**కొందుర్గ్ మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి**

**వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్**



**షాబాద్ జులై 25(ప్రజా జ్యోతి)** కొందుర్గు గ్రామం లో దళిత వాడలో కొలువైన చింతల పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా గటం ఊరేగింపు లో పాల్గొన్న వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మహేందర్, అశోక్ గౌడ్, కల్లు రాజు, కరాటే రమేష్, బబ్లు, ఈశ్వరయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయరంగం నుండి కార్పోరేట్ సంస్థలు వైదొలగాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ**

కొడంగల్ జులై 25 ప్రజా జ్యోతి న్యూస్ : ఆగస్టు 13 న క్విట్ ఇండియా డే సందర్భంగా వ్యవసాయ రంగం నుండి కార్పోరేట్ సంస్థలు వైదొలగాలని, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందాన్ని వ్యతిరే కిస్తూ, కేంద్ర పాలకుల రైతు వ్యతిరేక విధానాలకు ప్రతిఘటిస్తూ నిరసనగా ట్రాక్టర్, వాహనాల, ప్రదర్శనలను విజయవంతం చేయండి. ఆహార పంటలు మొక్కజొన్న సోయా గోధుమ, పాల ఉత్పత్తి లను అమెరికా నుండి చౌకగా దిగుమతి చేసుకోనే వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసుకోవాలని, ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లను కార్పొరేటర్ సంస్థలకు దారా దత్తం చేయడానికి వీలుగా తీసుకువచ్చిన నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని,పంటలకు మద్దతు ధరలు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు సీ2o50(పంటలకు అయ్యే ఖర్చుకు 50 శాతం అదనంగా)నిర్ణయించి అమలు చేయాలని, అప్పుల విష వలయంలో కూరుకుపోయిన రైతుల వ్యవసాయ కార్మికుల రుణ మాఫీ చేయాలని, విద్యుత్ ను ప్రవేటీకరించవద్ధని, స్మార్ట్ మీటర్స్ బిగించవద్ద ని గ్రామాలలో గృహాలకు 300 యూనిట్లను ఉచితంగా సరపర చేయాలని,భూ సేకరణ 2013 చట్టం ప్రకారం చేయాలని తదితర డిమాండ్స్ పై కేంద్ర పాలకుల విధానాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు ట్రాక్టర్ వాహన ర్యాలీల నిర్వహించాలని పశ్యపద్మ పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా ఏఐటియుసి అధ్యక్షురాలు విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ రైతు పండిస్తున్న ఆహారాన్ని తీసుకునే ప్రతి ఒక్కరూ రైతు సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. జిల్లాలో రైతు సంఘ నిర్మాణాన్ని పటిష్టవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రభలింగం మాట్లాడుతూ అమెరికాలో 36% సబ్సిడీలు పొందిన కార్పోరేట్ కంపెనీలు పండించిన పంటలను భారతదేశానికి చౌకగా దిగుమతి చేసుకునే అవకాశం కల్పిస్తూ మోడీ ట్రంప్ తో చేసుకుంటున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని కేంద్ర పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ ట్రంపు మోడీ దిష్టిబొమ్మలను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని మండలాలలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించాలని గ్రామ మండల కమిటీల ఏర్పాటు చేయడానికి జిల్లా నాయకత్వం కృషి చేయాలని కోరారు. అనంతరంవికారాబాద్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి గేంటి సురేష్, అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ,వెంకటేష్ అనంతయ్య అబ్దుల్ బీరప్ప తదితరులు మాట్లాడారు




# వానకాలంలోనూ కరెంట్ సమస్య రానివ్వం

**విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ల కొరతను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లిన**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి)వానకాలంలోనూ కరెంట్ సమస్య రానివ్వం అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో వర్షాకాలంలోనూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్ ను కలిసి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను వివరించారు.వెంటనే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ఎక్కడా రైతులు గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు





మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావు గారికి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో తెలంగాణకు శ్రీరామరక్ష కెసిఆర్

**కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్**

**కేటీఆర్ జన్మదినం సందర్భంగా కెసిఆర్ కిట్ల పంపిణీ**

**కెసిఆర్ నాయకత్వంలోని సమగ్ర తెలంగాణ అభివృద్ధి**



యాచారం, జులై 25 (ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకల నేపథ్యంలో శుక్రవారం కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ బాలింతలకు, గర్భిణి స్త్రీలకు కెసిఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత సీఎం కెసిఆర్ పేద ప్రజల అభివృద్ధికి అనేక వినూత్నమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆ ఘనత ఆయనదే అన్నారు. గత ఎన్నికల్లో అమలుకు సాధ్యం కానీ 420 హామీలను ప్రజలకిచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం కేసీఆర్ ను దూషిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు కలిగించేలా సంక్షేమ పథకాలు ఎన్నో అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయకుండా పేద ప్రజల నోట్లో మట్టి కొట్టిందని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని రానున్న రోజుల్లో తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో కాలే రమేష్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**




చేవెళ్ల జూలై 25(ప్రజా జ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలు రెండు గ్రేటర్ మున్సిపాల్ కార్పొరేషన్లు 17 మున్సిపల్ కార్పొరేషన్లలో కార్మికులు వివిధ విభాగాలను పనిచేస్తున్నారని అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు పిఆర్సి లో నిర్ణయించిన కనీస వేతనం చెల్లిస్తున్నారు. కానీ గత ప్రభుత్వం జీవో 60 ప్రకటించినప్పటికి పేర్కొన్న క్యాటగిరీల వారి వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించడం లేదు. దీంతో 11వ పిఆర్సి నిర్ణయించిన మినిమం బేసిక్ 19000 వేలు, 22,900, 31,040 కేటగిరి వారి వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కావడం లేదన్నారు. దీంతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి రేపు మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి చేవెళ్ల మున్సిపల్ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

**డిప్యూటీ కమిషనర్ కారు, ఆఫీసులో ముమ్మర తనిఖీలు**

**హెూటల్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని 5 లక్షల లంచం డిమాండ్**

**తన కార్యాలయంలో 2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ రవికుమార్**

**లంచం ఎవరు డిమాండ్ చేసినా ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలి- హైదరాబాద్ సిటీ రేంజ్ ఏసిబి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి**








**రాజేంద్రనగర్, జూలై 25 (ప్రజా జ్యోతి)** రెండు లక్షలు లంచం తీసుకుంటూ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఘటన రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో చోటుచేసుకుంది. హైదరాబాద్ సిటీ రేంజ్ ఎసిబి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సర్కిల్ పరిధిలోని హెూటల్ యజమాని వద్ద హెూటల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నామని మీ హెూటల్ వద్దకు రావద్దు అంటే ఐదు లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో హెూటల్ యజమాని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేధిస్తున్నాడని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఐదు లక్షల లంచం లో రెండు లక్షల రూపాయలు శుక్రవారం ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు హెూటల్ యజమాని చెప్పాడు. దీంతో సాయంత్రం జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం లోని డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ లో రవికుమార్ 2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం సర్కిల్ కార్యాలయం తో పాటు తన కారులో కూడా తనిఖీలు నిర్వహించామన్నారు.కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## గురువుగారికి జన్మదిన శుభాకాంక్షలు

**శాలువాతో సన్మానం కేక్ కట్‌తో 79వ జన్మదిన వేడుకలు**



**షాబాద్ జులై 25(ప్రజా జ్యోతి)** షాద్‌నగర్ గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయం అధ్యక్షులు కొప్పుల మదన్ మోహన్ రెడ్డి గారు 79వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ కమిటీ సభ్యులు వైస్ చైర్మన్ నక్క బాలరాజ్ యాదవ్, సి. విరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి క్యాసెట్టి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జూపల్లి చంద్రశేఖర్, సింగపగా అనిల్ కుమార్, ఆర్గనైజర్ అల్వాల దర్శన్ గౌడ్, ట్రెజరర్ నీళ్ల రవీందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ కత్తి చంద్రశేఖర్ అప్ప, డైరెక్టర్లు తూం కృష్ణారెడ్డి, ర్యాకల శ్రీకాంత్ అక్రమ్ ఫయాజ్ కాట్న రాజేష్ చీపిరి శివరాంలు యాదవ్ ఆలోనపల్లి రాజు గౌడ్ రవి నాయక్ జుట్టు అనిల్ కుమార్ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేసి గురువుగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ప్రభుత్వ రిటైర్డ్ ఉపాధ్యాయునిగా మాత్రమే కాకుండా, వాస్తు శాస్త్రం, లా శాస్త్రం రంగాల్లో విశేష అవగాహన కలిగి ఉన్న మదన్ మోహన్ రెడ్డి గారు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతకు సలహాలు, సూచనలు అందిస్తూ మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని, భావోద్వేగంగా తెలిపారు.

## కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసినమాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్



**మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి).** కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని నేదునూరు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పలు విషయాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నేదునూరు గ్రామపంచాయతీని ఫ్యూచర్ సిటీలో కలపాలని నేదునూరు హనుమాన్ల గుడి నుండి మురళీనగర్ వరకు 6 కిలోమీటర్లు బీటి రోడ్,నేదునూరు కేకే బస్తి నుండి మక్తా మాదారం వరకు బీటి రోడ్డు విస్తరణ నేదునూరు ఆమ్లెట్ గ్రామం మన్నెగూడ, ముక్కిడివాగు తండా లను కలుపుకొని నూతన గ్రామపంచాయతీ గ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. దీనికి కె ఎల్ ఆర్ స్పందిస్తూ త్వరలోనే పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారిని ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ని కలిసి వివరాలను వివరిస్తాను అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల కో–ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్,సీనియర్ నాయకులు సోలిపేట అమరేందర్ రెడ్డి, ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ అంకగల బాలయ్య, వరికుప్పల బాబు, నీరటి నాగరాజు, గడిగె రాములు, నాయకులు ఎర్ర నర్సింహా, ఎగిరిశెట్టి శంకర్, మల్దేవి శ్రీశైలం, వరికుప్పల రవి, మాన్యగూడ యూత్ అధ్యక్షులు వరికుప్పల శివశంకర్, రమేష్, కృష్ణ, పోశయ్య, కుక్క మహేష్, పాండు, వెంకటయ్య, శంకర్, శ్రీరాములు, లక్ష్మయ్య, ఏ శంకర్, బాలకృష్ణ, వంశీ, రాజు, కే జంగిలి, రంగన్ బిక్షపతి, అడువయ్య, చెన్నయ్య, కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాబాజీ మసాలా కంపెనీ పై కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

**కంపెనీలో వలస కార్మికులతో వెట్టి చాకిరి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**మొయినాబాద్ :జూలై 25 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో వలస కార్మికుల సమస్యలు తెలుసుకోవడం కోసం మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ రెవెన్యూలో ఉన్నటువంటి బాబాజీ మసాలా కంపెనీలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల పరిధి లోని అమ్డాపూర్ రెవెన్యూ లో నడుస్తున్న బాబాజీ మసాలా కంపెనీ యాజమాన్యం వలస కార్మికుల శ్రమను దోచుకుంటుందని, కార్మిక శాఖ నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ ముందు కనీసం కంపెనీ పేరుతో కూడిన సూచిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం అమలు కావడం లేదు, తక్కువ వేతనంతో 12:00నుంచి 14:00 గంటలు పనిచేస్తున్నారని. 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టానికి వ్యతిరేకంగా బాబాజీ మసాలా కంపెనీ వలస కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు 1979 మైగ్రేంట్ వర్కర్స్ చట్టం ప్రకారం కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి బాబాజీ మసాలా కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు కాంట్రాక్టు లేబర్ చట్ట ప్రకారం ఎనిమిది గంటలకు 16500, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం నివాస ప్రాంతంలో పరిశుభ్రత తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలని రంగారెడ్డి జిల్లా కార్మిక శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ముంజగల ప్రభుదాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,



## ముఖ్యమంత్రి పై అనుచిత వాక్యలు చేసిన వారిపై వెంటనే చర్యలుతిసుకోవాలి

**గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్**



**షాబాద్ జులై 25(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసభ్య పదజాలం, మరియు అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తూ స్థానిక షాబాద్ పోలీస్ స్టేషన్ లో వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక షాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచ్ జే జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీశ్వర్ ముదిరాజ్, ఆంజనేయులు, యాదయ్య, నర్సింలు, శేఖర్, ఎండి అన్వర్, ప్రశాంత్ ,విజయ్, సాయి, రాజు, నర్సింలు తదితరులున్నారు.

## రావిరాల ఎస్సీ కమిటీలను ప్రకటించిన మహేశ్వరం ఇంచార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, జులై 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కార్యగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్ గారి లక్ష్మారెడ్డి కె ఎల్ ఆర్ కేఎల్ఆర్ గారి చేతుల మీదుగా తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల విలేజ్ అధ్యక్షులు కిన్నెర మురళి ఉపాధ్యక్షులు సుభాష్. సెక్రెటరీ జాషువా వైస్ సెక్రెటరీ విజయ్ కుమార్. ఎక్స్క్యూటివ్ సభ్యులు జనార్ధన్ నియమించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగల యాదయ్య, వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, తుక్కుగూడ మున్సిపాలిటీ, ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల రాజు, మహేశ్వరం జనరల్ సెక్రెటరీ, బుసన్న గారి స్వామి, మహేశ్వరంనియోజకవర్గం జనరల్ సెక్రెటరీ, భాను ప్రసాద్, బియంసిఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్. బొల్లపల్లి కుమార్, వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్ ఎస్సీ డిపార్ట్మెంట్ సలహాదారుడు స్వర్ణ గంటి సుభాష్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బాటరాజు, వీరితోపాటు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్త ప్రతి ఇంటి గడపను తాకాలి

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భూత్ అధ్యక్షులు కీలకం అని అన్నారు**




**మొయినాబాద్:జూలై 25( ప్రజా జ్యోతి)** బీజేపీ కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల్లో గెలుపొందాలంటే ప్రతి ఇంటి గడప తాకాలని, తెలంగాణకు కేంద్రప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల గురించి వారికి చెప్పాలని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ అధ్యక్షులే కీలకమని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపారావు పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలో మొయినాబాద్ మండల బీజేపీ కార్యశాల సమావేశం మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాపారావు పాల్గొని మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. బీజేపీ పార్టీకి పునాదులే బూత్ అధ్యక్షులని వారు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేస్తేనే భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకుండా పనిచేయాలని తెలిపారు. బీజేపీ అదిష్టానం జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని వెల్లడైందని ఇందుకు అందరూ పనిచేయాలని చెప్పారు. అదే విధంగా గ్రామాల్లో తిరుగుతూ వచ్చేది బీజేపీ ప్రభుత్వమని ప్రజల్లోకి గట్టిగా తీసుకువెళ్లాలని సూచించారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోయినందు వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని




చెప్పారు. ఎందుకంటే రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో కేంద్రప్రభుత్వ వాటా ఉందని దీనిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ అధ్యక్షులు కీలమన్నారు. అన్ని వర్గాల ప్రజలను, సంఘాలను ముఖ్యంగా మహిళ సంఘాలకు చెరువై కేంద్ర పభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే అదిష్టానానికి నివేదికను అంద జేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ బీజేపీ పార్టీ అదికారంలోకి వచ్చే వరకు నిరంతరం పనిచేస్తానని తాను బతికి ఉన్నాన్ని రోజులు బీజేపీలోనే ఉంటానని రత్నం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, కంజర్ల ప్రకాష్, అంజన్ కుమార్ గౌడ్, గున్నాల గోపాల్ రేడ్డి, ప్రభాకర్రెడ్డి, డాక్టర్ వైభవ్రెడ్డి, పద్మనాభం, మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్రెడ్డి, శ్రీకాంత్, షాబాద్ కిషన్, శ్రీధర్, మొయినాబాద్ మండల ప్రభారీ మొంద్ర కొమురయ్య, కొండె గణేష్, జ్ఞానేశ్వర్, మాదవరెడ్డి, వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, శివ కుమార్, జగపతి శ్రవణ్,వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గోన్నారు,

# అపూర్వ గౌరవ పురస్కారం

**డాక్టర్ అమర సురేష్ కుమార్ వాస్తు.విద్వన్మణి పురస్కారం**

**ఎల్బీనగర్ జులై 25 ప్రజా జ్యోతి ప్రతినిధి**

వాస్తు శాస్త్రంలో విశేష సేవలందించిన ప్రముఖ జ్యోతిష సిద్ధాంతి, ప్రకాశం జిల్లా మార్కాపురం వాస్తవ్యులు డా.అమరా సురేష్ ప్రతిష్ఠాత్మకమైన "వాస్తు విద్వన్మణి" గౌరవ పురస్కారం లభించింది. మహేష్ చంద్ర భరద్వాజ్ ఆధ్వర్యంలోని పరాశరస్ అకాడమీ ఆఫ్ ఆస్ట్రో సైన్సెస్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జరిగిన జ్యోతిష వాస్తు సదస్సు లో ఈ సత్కారం ఘనంగా జరిపారు.జ్యోతిష వాస్తు శాస్త్రానికి, సనాతన ధర్మానికి, డా.అమరా చేసిన అహర్నిశల సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ మహత్తర సత్కార సభ జ్యోతిష పండితులు , అధ్యాపకులు, మరియు శిష్యుల సమక్షంలో ఎంతో వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు విశ్రాంత ఆచార్య డా. సి.వి.బి. సుబ్రహ్మణ్యంబ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ , మహేష్ చంద్ర భరద్వాజ్ గారు, బ్రహ్మశ్రీ తి.న.చ.సంపత్కుమార కృష్ణమాచార్య బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక శర్మ డా. శంకరమంచి రామకృష్ణ శాస్త్రి గారలు పాల్గొని ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ గౌరవం జ్యోతిష శాస్త్రానికి, సనాతన ధర్మ సేవకు అంకితమైన జీవితానికి




లభించిన గొప్ప గుర్తింపుగా ఆయన అభిమానులు పేర్కొన్నారు.